**SRR & CVR GOVERNMENT DEGREE COLLEGE (AUTONOMOUS)**

**Vijayawada 520004**

**Minutes of the meeting of the Board of Studies in the subject of**

TELUGU

The meeting of the Board of Studies in the subject of TELUGU. was held on **19 April 2017** in Room No 107, SRR & CVR Govt Degree College (Autonomous), Vijayawada 520004.

The following members attended the meeting:

1. Dr. K. BALAKRISHNA (In-charge of the Department & Chairman, BoS) 19/4/17
2. Professor Y. SUDHAKARA RAO (University Nominee) 19/4/2017
3. Dr. Y. SRILATHA (Subject Expert) Y. Srilatha 19/04/17
4. Dr. B.V. LEELARANI (Subject Expert) BV Leela Rani 19/4/17
5. — (Special Member)
6. Dr. KRG SESHUKUMAR (Faculty Member)
7. Dr. M. DEVANANDAKUMAR (Faculty Member)
8. N. SRIKANTH (Faculty Member)

*(The number of faculty members varies depending on the department)*

**Agenda:**

Item 1: Approval of syllabus for Semester I and II for the academic year 2017-18

Item 2: Approval of Question paper blue print and model paper

Item 3: Approval of list of paper setters and examiners

Item 4: Any other item with the approval of the chair.

The Chairperson, Board of Studies welcomed the members and initiated discussion on the syllabus for I and II year semesters. He apprised the members of the guidelines of the UGC and the CCE regarding the framing of syllabus, and the recommended evaluation ratio for internal and external examinations. The members discussed in detail the various aspects presented before them and unanimously resolved the following:

**Resolutions:**

1. Resolved to adopt the present University CBCS syllabus for semester I and II with the suggested modifications.
2. Resolved to approve the division of marks for internal and external examination along with the suggested blue print and model paper.
3. Resolved to approve the list of paper setters and examiners submitted by the department.

**Syllabus for CBCS Semester I**

*(Give the syllabus)*

**Question Paper Blue Print**

*(Give the blue print)*

**Model Question Paper**

*(Give the paper if it is ready, otherwise, you can say in the resolutions that so and so faculty member was entrusted the duty of preparing the model paper based on the blue print, and delete this item here.)*

**Syllabus for CBCS Semester II**

*(Give the syllabus)*

**Question Paper Blue Print**

*(Give the blue print)*

**Model Question Paper**

*(See above)*

**List of paper setters and examiners**

(Give the list)

**Signature of the members of the BoS:**

| | Name | Position | Signature |
|---|---|---|---|
| 1 | Dr. K. BALAKRISHNA | Chairperson | [signature] 19/4/17. |
| 2 | Prof. Y. SUDHAKARA RAO | University Nominee | [signature] 19/4/2017 |
| 3 | Dr. Y. SRI LATHA | External Expert | Y. [signature] |
| 4 | Dr. B.V. LEELARANI | External Expert | B V Leela Rani 19/04/17 |
| 5 | — | Special Member | 19/4/17 |
| 6. | Dr. K.R.G.S. SESHU KUMAR | Faculty Members | [signature] |
| 7. | Dr. M. DEVANANDA KUMAR | " | [signature] |
| 8. | N. SRIKANTH | | [signature] |

శ్రీ రాజారంగయ్య అప్పారావు & చుండూరు వెంకట రెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి ) కళాశాల,

విజయవాడ.

# తెలుగు విభాగం - జనరల్ తెలుగు సిలబసు

డిగ్రీ ( బిఏ, బికాం, బీయస్సీ, బిబిఏ ) 1 సెమిస్టరు

(2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

---

## యూనిట్ 1 - ప్రాచీన కవిత్వం

1) గంగాశంతనుల కథ - నన్నయ ( ఆంధ్రమహాభారతం, ఆదిపర్వం, చతుర్థాశ్వాసంలో " నరవరుండగు .... " నుంచి " ....వీ(డు నీ సూను డనియె " వరకూ).

2) ద్రౌపదీ పరిదేవనం - తిక్కన ( ఆంధ్రమహాభారతం, ఉద్యోగపర్వం ఆశ్వాసంలో " ధర్మ నందను పలుకులు ....." నుంచి " ...పలికె నపుడు గోవిందునితోన్ " వరకు.

## యూనిట్ 2 - ఆధునిక కవిత్వం

3) కన్యక - గురజాడ

4) దేశచరిత్రలు- శ్రీశ్రీ

## యూనిట్ 3 - కథానికలు

5) చింతలతోపు - పాపినేని శివశంకర్

6) ఆకలి - ఆచార్య కొలకలూరి ఇనాక్

## యూనిట్ 4 - వ్యాకరణం, పారిభాషిక పదాలు

7) సంధులు - సవర్ణదీర్ఘ , గుణ, వృద్ధి, యణాదేశ, త్రిక, గసడదవాదేశ, ఆమ్రేడిత, రుగాగమ, యడాగమ, టుగాగమ, అత్వ, ఇత్వ, ఉత్వ సంధులు.

8) సమాసాలు - తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహుబ్రీహి సమాసాలు.

9) అక్షరదోషాలు - సరిదిద్ది సాధురుపాలు రాయాలి.

10) పారిభాషిక పదాలు

గమనిక : ' ఆకలి ' తప్ప తక్కిన పాఠ్యాంశాలు అన్నీ కృష్ణావిశ్వవిద్యాలయంవారు ఆమోదించిన 'సాహితీ నందనం' అనే పాఠ్యగ్రంథంలోవి.

xxx

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

డిగ్రీ ( బిఏ, బికాం, బీయస్సీ, బిబిఏ ) 1సెమిస్టరు

జనరల్ తెలుగు (2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

ప్రశ్నాపత్ర రచనా విధానం ( బ్లూప్రింట్)

---

మొదటి భాగం ( 1×8=8మా.)

ప్రతిపదార్థాలు - 1(అ) (ఆ)

' గంగాశంతనులకథ ' లో నుంచి ఒకటి ' ద్రౌపదీ పరిదేవనం' లో నుంచి ఒకటి చొప్పున రెండు వృత్త పద్యాలు ఇచ్చి అందులో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయమని అడగాలి.

రెండవ భాగం ( 5×4=20మా.)

స్వల్ప సమాధాన ప్రశ్నలు - 2,3,6,7

సిలబసులోని మొదటి మూడు యూనిట్ల నుంచి ఒక్కొక్కటి చొప్పున మూడు స్వల్పసమాధాన ప్రశ్నలు అడగాలి. ఆ మూడు యూనిట్లలోని కవి పరిచయానికి సంబంధించింది ఒక ప్రశ్న అడగాలి. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు.

సందర్భసహిత వ్యాఖ్యలు: 4(అ)(ఆ), 5(అ)(ఆ) -తప్పనిసరి.

4వ ప్రశ్నలో గంగాశంతనుల కథలోనుంచీ ఒకటి, ద్రౌపదీపరిదేవనం నుంచీ ఒకటి చొప్పున వాక్యాలు ఇవ్వాలి. అలాగే 5వ ప్రశ్నలో కన్యక నుంచీ ఒకటి దేశచరిత్రలు నుంచీ ఒకటి చొప్పున వాక్యాలు ఇవ్వాలి. వీటికి అన్నింటికీ తప్పనిసరిగా సమాధానాలు రాయాలి. ఒక్కో సందర్భ వ్యాఖ్యకూ 2మార్కులు.

అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు - 8,9.

8వ ప్రశ్నలో పాఠ్యభాగాలలోని సంధుల నుంచిగానీ సమాసాల నుంచిగానీ రెండు రూపాలు ఇచ్చి విడదీయటం, విగ్రహవాక్యం, వ్యాకరణకార్యం, సమాస నామం రాయమని అడగాలి.

9వప్రశ్నలో అక్షరదోషాలు కలిగిన పదాలు నాలుగు ఇచ్చి సాదురూపాలు చెప్పమనిగానీ పారిభాషిక పదాలు రెండు ఇచ్చి వివరించమనిగానీ అడగాలి. అక్షరదోషాలను సరిచేస్తే ఒక్కొక్కదానికీ ఒక్కోమార్కు. పారిభాషిక పదాలను వివరిస్తే ఒక్కోదానికీ రెండు మార్కులు.

మూడవ భాగం ( 4×8=32మా.)

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు - 10 (అ)(ఆ), 11(అ)(ఆ), 12(అ)(ఆ), 13(అ)(ఆ)

సిలబసులోని నాలుగు యూనిట్లలో ఒక్కోయూనిట్ నుంచీ రెండు చొప్పున అంతర్గత ఛాయిస్ తో ప్రశ్నలు అడగాలి. అంటే ఒక్కో పాఠం నుంచి ఒక్కోప్రశ్న అడగాలి. నాలుగవ యూనిట్లో మాత్రం సంధుల గురించీ ఒకటీ, సమాసాల గురించీ ఒకటీ వ్యాసరూప సమాధాన ప్రశ్న అడగాలి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బికాం/బియస్సీ/ బిఏ(హెచ్ఇటి) - 1 సెమిస్టరు

జనరల్ ~~స్పెషల్~~ తెలుగు - మాదిరి ప్రశ్న పత్రం(2017-18 విద్యాసంవత్సరం నుంచి )

వ్యవధి: 3గంటలు మొత్తం మార్కులు:60

---

## మొదటి భాగం

1) కింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయండి. 1×8=8

(అ) " అనిన( బ్రతీపు( డిట్లనియె నంబురుహానన యగ్నిసాక్షి కం
బున( బరిణీతయైనసతి( బొల్పుగ నొక్కత( గాని యన్యలన్
మనమున నేనియుం దల(ప మానిని యిట్టిజితాత్మ నన్ను ని
ట్లని పలుకంగ నీ కగునె యన్యుల బల్కినయట్ల బేలవై.

(ఆ) వరమున( బుట్టితిన్ భరతవంశము( జొచ్చితి నందు( బాండుభూ
వరునకు( గోడలైతి( జనవంద్యుల( బొందితి నీతివిక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపు కాంచితిన్
సరసిజనాభ యిన్నిట( బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్.

## రెండవ భాగం

కింది వాటిలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయండి.

4,5 ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరి 5×4=20

2) నన్నయ వర్ణించిన ప్రతీపుని గొప్పదనాన్ని వివరించండి.

3) తిక్కన కవి గురించి రాయండి.

4) కింది వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.

(అ) నీతోడి సంగతి నాకు నింతియ.

(ఆ) కులాంగన నిట్లొనర్తురే.

5) కింది వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.

(అ) నగరి సుందరు లందరొక లెక్క.

(ఆ) ఒక్కొక్కడు మహాహంతకుడు.

6. కన్యక రాజుతో ఏమని పలికింది?

7. చీకటి కోణంలో పడిన ఎవరిని గురించి శ్రీశ్రీ ప్రశ్నించాడు?

8. కింది రూపాలను విడదీసి వ్యాకరణ కార్యాలను గుర్తించండి.

(అ) ధరాధిపతులు (ఆ) ఇట్లనియె

9. కింది పదాలను సరిదిద్ది సాధు రూపాలను రాయండి.

(అ) క్రుత్రిమము (ఆ) శాస్త్రం (ఇ) పుత్ర్యలు (ఈ) భాష్పములు

## మూడవ భాగం

కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానం రాయండి. 4×8=32మా.

10(అ) ‘ గంగా శంతనుల కథ ’ ఆధారంగా గంగాదేవి వ్యక్తిత్వాన్ని తెలపండి.

(లేదా)

(ఆ) ద్రౌపది తన భంగపాటును కృష్ణునకు చెప్పిన విధమెట్టిది?

11(అ) కన్యక వృత్తాంతాన్ని తెలియజేయండి.

(లేదా)

(ఆ) దేశచరిత్రలు లోని శ్రీశ్రీ అభ్యుదయ దృక్పథాన్ని వివరించండి.

12(అ) చింతలతోపు కథలో వర్ణించబడిన రైతుల కష్టనష్టాలను తెలియజేయండి.

(లేదా)

(ఆ) ఆకలి కథలో చిన్ని పాత్రను గురించి రాయండి

13(అ) కర్మధారయ సమాసాన్ని సోదాహరణంగా వివరించండి.

(లేదా)

(ఆ) ఆగమసంధులను సోదాహరణంగా వివరించండి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు & చుండూరు వెంకట రెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల,

విజయవాడ.

డిగ్రీ ( బిఏ, బికాం, బీయస్సీ, బిబిఏ ) 2 సెమిస్టరు

**జనరల్ తెలుగు సిలబసు** (2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

---

## యునిట్ 1 : ప్రాచీన కవిత్వం

1) సాయుజ్యం - ధూర్జటి ( శ్రీకాళహస్తి మాహాత్మ్యం - ద్వితీయాశ్వాసం - 109నుంచి 139 పద్యాల వరకు )

2) సుభద్రా పరిణయం - చేమకూర వెంకట కవి ( విజయవిలాసం - 3వ ఆశ్వాసం - 93వ పద్యం నుంచి 139 వ పద్యం వరకు)

## యూనిట్2 : ఆధునిక కవిత్వం

3) పిరదౌసి లేఖ - గుర్రం జాషువా ( పిరదౌసి )

4) చెట్టు - గెడ్డపు సత్యం ( కవితా వైజయంతి )

## యూనిట్ 3: కథానికలు

5) నమ్ముకున్న నేల - కేతు విశ్వనాథరెడ్డి

6) గాలివాన - పాలగుమ్మి పద్మరాజు

## యూనిట్ 4: నవల

7) బతుకాట - డా॥ వి. ఆర్. రాసాని

' గాలివాన ' పాఠ్యభాగం తప్ప తక్కిన పాఠ్యభాగాలు కృష్ణా విశ్వవిద్యాలయం వారు ఆమోదించిన 'సాహితీ కౌముది' అనే పాఠ్యగ్రంథంలోవి.

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకట ఒడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల,

విజయవాడ.

డిగ్రీ ( బిఏ, బికాం, బీయస్సీ, బిబిఏ ) 2 సెమిస్టరు

జనరల్ తెలుగు (2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

## ప్రశ్నాపత్ర రచనా విధానం

---

### మొదటి భాగం

ప్రతిపదార్థాలు 1అ)ఆ) 1×8=8మా.

'సాయుజ్యం' లో నుంచి ఒకటి ' సుభద్రా పరిణయం' లో నుంచి ఒకటి చొప్పున రెండు వృత్త పద్యాలు ఇచ్చి అందులో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు రాయమని అడగాలి.

### రెండవ భాగం

స్వల్ప సమాధాన ప్రశ్నలు - 2,3,4,5,6,7,8,9 5×4=20

సిలబసు లోని మొదటి మూడు యూనిట్లలో ఒక్కో యూనిట్ నుంచి ఒక్కోటి చొప్పున మూడు స్వల్ప సమాధాన ప్రశ్నలు, కవిపరిచయానికి సంబంధించి ప్రశ్న ఒకటి అడగాలి. ఒక్కో ప్రశ్నకూ నాలుగు మార్కులు 8,9 ప్రశ్నలు రెండింటినీ నాల్గవ యూనిట్ నుంచి అడగాలి.

**సందర్భసహితవ్యాఖ్యలు** : 4వ ప్రశ్నలో సాయూజ్యం నుంచి ఒకటి సుభద్రా పరిణయం నుంచీ ఒకటి చొప్పున రెండు వాక్యాలు ఇవ్వాలి. అలాగే 5వ ప్రశ్నలో పిరదౌసి లేఖ నుంచి ఒకటి, చెట్టు నుంచి ఒకటి చొప్పున రెండు వాక్యాలు అడగాలి. ఒక్కో సందర్భ వ్యాఖ్యకీ 2మార్కులు. 4,5 ప్రశ్నలలోనుంచి అన్నింటికి సమాధానాలు తప్పనిసరి.

### మూడవ భాగం

**వ్యాసరూప సమాధానాలు** - 10 (అ)(ఆ), 11 (అ)(ఆ), 12 (అ)(ఆ), 13 (అ)(ఆ). 4×8=32మా.

సిలబసులోని నాలుగు యూనిట్లలో ఒక్కో యూనిట్ నుంచీ రెండు చొప్పున అంతర్గత ఛాయిస్‌తో ప్రశ్నలు అడగాలి. అంటే మొదటి మూడు యూనిట్ల లోని పాఠాలనుంచి ఒక్కో ప్రశ్న చొప్పున అడగాలి. 13 (అ)(ఆ) లోని ప్రశ్నలు మాత్రం నాల్గవ యూనిట్ నుంచే వస్తాయి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల,

విజయవాడ.

డిగ్రీ ( బిఏ, బికాం, బీయస్సీ, బిబిఏ ) - 2 సెమిస్టరు

# జనరల్ తెలుగు సిలబసు (2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

## మాదిరి ప్రశ్న పత్రం

వ్యవధి: మూడు గంటలు | మార్కులు మొత్తం : 60

---

### మొదటి భాగం

1. కింది వాటిలో ఒక పద్యానికి ప్రతిపదార్థతాత్పర్యాలు రాయండి. 1×8=8మా.

అ) " త్రేతాంతంబున నొక్క కాలఫణి, భక్తి న్దివ్య మాణిక్యముల్
పాతాళంబుననుండి తెచ్చి, దినమున బాలేందుచూడార్చనల్
ప్రాతర్వేళల( జేయు, ద్వాపరయుగ ప్రారంభమైన న్గుణా
తీతు న్శంకరు( గొల్వవచ్చె నొక్క హస్తిశ్రేష్ఠ మచ్చోటికిన్."

ఆ) " అనిమిషభావ మీ సమయమందు ఫలించె నటంచు( గోరికల్
వెనుకొన( బైనపైన పడి, వే తటకాపడి యుర్వశీవిలా
సిని మొదలైన యచ్చరలు చెంతల( జేరి సహస్రదృక్తనూ
జుని యొడలెల్ల( గన్నులుగ( జూచిరి మానసముల్ కరంగ(గన్."

### రెండవ భాగం

కింది వాటిలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయండి.

4,5 ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరి. 5×4=20మా.

2. సుభద్రను అత్తవారింటికి ఏవిధంగా సాగనంపారు?
3. పిరదౌసి ప్రభువుకు పంపిన లేఖలోని అంశాలు ఏవి ?
4. కింది వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.
   అ) ఊలు కపర్దికి బెట్టజూతురే!
   ఆ) ఒడలెల్ల గన్నులుగ జూచిరి.
5. కింది వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.
   అ) సత్యవాక్యం బెవండుల్లంఘింపడొ వాడెపో నరుడు.
   ఆ) గాయకవతంస మౌాట నిక్కంబుగాదె.

8) సిద్ధోజి పాత్ర స్వభావం

9) గురువులతోపు ప్రాముఖ్యత

## మూడవ భాగం

కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. 4×8=32

10. అ) సర్పం, ఏనుగు శివసాయుజ్యానికి ఎట్లా అర్హత సాధించాయి?

(లేదా)

ఆ) సుభద్రా పరిణయ వృత్తాంతాన్ని వివరించండి.

11. అ) జాషువా పిరదౌసి లేఖ సారాంశాన్ని వివరించండి.

(లేదా)

ఆ) చెట్టు గురించి కవి చేసిన వర్ణనను వివరించండి.

12. అ) ' నమ్ముకున్న నేల' కథ ఆధారంగా గ్రామీణుల, రైతుల సమస్యలను స్థితిగతులను తెలపండి.

( లేదా)

ఆ) 'గాలివాన' కథ సారాంశాన్ని వివరించండి.

13)అ) బతుకాట నవల ఆధారంగా నాటి సాంఘిక పరిస్థితులను వివరించండి.

(లేదా)

ఆ) బతుకాట నవలలోని స్త్రీ పాత్రలను గురించి రాయండి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ( హెచ్ఇటి) - 1 సెమిస్టరు

# స్పెషల్ తెలుగు సిలబసు (2017-18 విద్యాసంవత్సరం నుంచి )

---

యూనిట్ - 1- కిరాతార్జునీయం - శ్రీనాథుడు

( హరవిలాసము - సప్తమాశ్వాసం " గాండీవ ప్రవిముక్త " ....( 68వ పద్యం) నుంచి ...దొడిగె జంద్రార్ధమౌళి " (91వ పద్యం) వరకు.

యూనిట్ - 2- నారదగానమాత్సర్యం - పింగళి సూరన

(కళాపూర్ణోదయం ద్వితీయాశ్వాసంలో 68వపద్యం నుంచి 101వ పద్యం వరకు)

యూనిట్ - 3- స్వప్న వాసవదత్త (భాసకృతికి ఆంధ్రీకరణ )

మొదటి మూడు అంకాలు

యూనిట్ -4- స్వప్న వాసవదత్త ( భాసకృతికి ఆంధ్రీకరణ)

చివరి మూడు అంకాలు.

ఇందులో ' నారదగానమాత్సర్యం ' తప్ప తక్కిన పాఠ్యాంశాలు అన్నీ కృష్ణా విశ్వవిద్యాలయం వారు ఆమోదించిన పాఠ్యగ్రంథంలోవి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ( హెచ్ఇటి) - 1 సెమిస్టరు

## స్పెషల్ తెలుగు -ప్రశ్నపత్ర రచనా విధానం

---

పరీక్ష విధానం

సెమిస్టరు పరీక్ష - 60మా.

అంతర్గత పరీక్ష - 40మా.

మొత్తం -100మా.

### మొదటి భాగం (1×8=8మా.)

సమగ్ర వ్యాఖ్య 1(అ)(ఆ)

కిరాతార్జునీయం నుంచి ఒకటి, నారదగానమాత్సర్యం నుంచి ఒకటి చొప్పున రెండు వృత్త పద్యాలు ఇచ్చి అందులో ఒక పద్యానికి సమగ్రవ్యాఖ్య రాయమని అడగాలి.

### రెండవ భాగం ( 5×4=20మా.)

స్వల్ప సమాధాన ప్రశ్నలు : 2,3,6,7.

సిలబసులోని నాలుగు యూనిట్ల నుంచి ఒక్కొక్కటి చొప్పున సంగ్రహ సమాధానాలు రాయగలిగేటట్లు నాలుగు ప్రశ్నలు అడగాలి.

సందర్భసహిత వ్యాఖ్యలు - 4,5 - తప్పనిసరి

4వ ప్రశ్నలో కిరాతార్జునీయంలో నుంచి రెండు వాక్యాలు 5వ ప్రశ్నలో నారద గానమాత్సర్యం నుంచి రెండు వాక్యాలు ఇచ్చి వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయమని అడగాలి. 4,5వ ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరిగా రాయాలి.

కవిపరిచయం - 8.

ఆయా పాఠ్యభాగాలు రచించిన కవులలో ఒకరి జీవిత రచనా విశేషాలను రాయమని అడగాలి.

నాటక లక్షణాలు -9.

నాటక లక్షణాల గురించి ఒక ప్రశ్న అడగాలి.

### మూడవ భాగం (4×8=32మా.)

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు - 10(అ)(ఆ), 11(అ)(ఆ), 12(అ)(ఆ), 13(అ)(ఆ).

సిలబసులోని నాలుగు యూనిట్లలో ఒక్కో యూనిట్ నుంచి రెండు చొప్పున అంతర్గత చాయిస్‌తో వ్యాసరూప సమాధాన ప్రశ్నలు అడగాలి. ఒక్కో ప్రశ్నకూ 8మార్కులు.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ (హెచ్. ఇ. టి) - 1సెమిస్టరు

## స్పెషలు తెలుగు - మాదిరి ప్రశ్నపత్రం (2017- 18 - విద్యాసంవత్సరం నుంచి )

వ్యవధి: 3 గంటలు | మొత్తం మార్కులు:60

---

### మొదటి భాగం

1×8=8

1. కింది వాటిలో **ఒక పద్యానికి** సమగ్రవ్యాఖ్య రాయండి.

(అ) " తెలివింబొందక యుండె నెమ్మనమునన్ దివ్యాస్త్రమంత్రాక్షరం
బులు శారద్వత కుంభసంభవుల సంబోధంబు సర్వంబు ని
ష్ఫలమయ్యెన్ వృధ యయ్యె నాంతరకృతాభ్యాసంబు గాండీవి తా
గలహక్షోణి( బినాకపాణి కుహనా కౌటిల్యశిల్పంబునన్".

(ఆ) " వారిద పంక్తిలో వెడలి వచ్చు మెఱుంగులపిండు నా సఖీ
వారముతో రమారమణి వచ్చెను హెగ్గడికత్తె లెందతే(
గోరి భజింప నాకొలువు కూటము ముందటివంక నొప్పు సిం
గారపు(దో(టనుండి యధికం బగువైభవ మింపు మీఱగన్ ".

### రెండవ భాగం

5×4=20

కింది వాటిలో **ఐదు** ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయండి.

2. శివార్జునుల అస్త్ర శస్త్ర యుద్ధ నైపుణ్యాన్ని వివరించండి.
3. వైకుంఠంలో విష్ణువు కొలువుతీరి తుంబురుని గానాన్ని ఆలకించిన విధాన్ని వివరించండి.
4. కింది వాక్యాలకు సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.
   (అ) వడకుం గుబ్బలి కుమారి వడవడ వడవన్.
   (ఆ) తాండవం బాడె మిన్నేటి తరగదండు.
5. కింది వాక్కలకు సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.
   (అ) మోదిరా కొలువారు గకావికలై చనన్ వడిన్.
   (ఆ) తాటి దన్నెదు వాని దలదన్నువాదు గలడన్వేషింపన్.

8. శ్రీనాథకవి సాహిత్య జీవితాన్ని వివరించండి.

9. నాంది ప్రస్తావనల లక్షణాలను తెలపండి.

## మూడవ భాగం

కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. 4×8=32

10(అ) కిరాతార్జునీయ వృత్తాంత విశేషాలను వివరించండి.

(లేదా)

(ఆ) కిరాతార్జునీయ వృత్తాంతం ఆధారంగా శ్రీనాథుని కవితా విశేషాలను తెలపండి.

11(అ) నారదునికి తుంబురుని పట్ల మాత్సర్యం ఏర్పడిన విధాన్ని గురించి రాయండి.

(లేదా)

(ఆ) నారదగానమాత్సర్యము ఆధారంగా పింగళిసూరన కవితావైభవాన్ని వివరించండి.

12(అ) స్వప్నవాసవదత్త నాటక ప్రశస్తిని తెలిపి దాని మూలకథను సంగ్రహంగా రాయండి.

(లేదా)

(ఆ) నాటక లక్షణాలను తెలిపి స్వప్నవాసవదత్త నాటకంతో సమన్వయించండి.

13(అ) స్వప్నవాసవదత్త నాటకం ఆధారంగా భాసుని అద్భుత కల్పనలను వివరించండి.

(లేదా)

(ఆ) ఉదయనుని గుణశీలాలను వర్ణించండి.

×××

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ( హెచ్.ఇ.టి.) - 2 సెమిస్టర్

స్పెషలు తెలుగు సిలబసు (2017-18 విద్యాసంవత్సరం నుంచి )

---

యూనిట్ -1-గిరిక బాల్యం - రామరాజ భూషణుడు

( వసుచరిత్ర - తృతీయాశ్వాసం లోని "గిరిరాజతనయ ...." (26వ పద్యం) నుంచి "....చిత్రశరమాలై విలశిల్లెన్ " ( 50వ పద్యం)వరకు.

యూనిట్ -2-సుభాషితాలు - ఏనుగులక్ష్మణ కవి

( సుజన,పరోపకార, ధైర్య పద్ధతులు )

యూనిట్ -3-శివాజీ పట్టాభిషేకము - గడియారం వేంకట శేషశాస్త్రి

( శ్రీ శివభారతము - అష్టమాశ్వాసము 78 నుంచి 98 పద్యాల వరకు)

యూనిట్-4-కోయిల - ఆచార్య రాయప్రోలు సుబ్బారావు.

యూనిట్-5-గోసంగి - ఆచార్య ఎండ్లూరి సుధాకరరావు.

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ( హెచ్ఇటి) - 2 సెమిస్టరు

## స్పెషల్ తెలుగు -ప్రశ్నపత్ర రచనా విధానం

---

పరీక్షవిధానం -

| | | |
|---|---|---|
| సెమిస్టరు పరీక్షకు | - | 60మా. |
| అంతర్గత పరీక్షలకు | - | 40మా. |
| మొత్తం | - | 100మా. |

### మొదటిభాగం (1×8=8)

సమగ్రవ్యాఖ్య 1(అ)(ఆ)

గిరిక బాల్యం నుంచి ఒకటి, సుభాషితాలు నుంచి ఒకటి చొప్పున రెండు పద్యాలు ఇచ్చి అందులో ఒక పద్యానికి సమగ్రవ్యాఖ్య రాయమని.

### రెండవ భాగం (5×4=20)

స్వల్ప సమాధాన ప్రశ్నలు - 2,3,6,7,8

సిలబస్‌లోని అయిదు యూనిట్లలో ఒక్కో యూనిట్‌లో నుంచి ఒక్కొక్కటి చొప్పున సంగ్రహంగా సమాధానం రాయగలిగేటట్లు అయిదు ప్రశ్నలు అడగాలి.

సందర్భసహిత వ్యాఖ్యలు - 4,5.

4వ ప్రశ్నలో గిరిక బాల్యంలో నుంచి రెండు వాక్యాలు, అట్లాగే 5వ ప్రశ్నలో శివాజీ పట్టాభిషేకంలో నుంచి రెండు వాక్యాలు ఇచ్చి వాటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయమని అడగాలి.

కవిపరిచయం - 9.

ఆయా యూనిట్ల లోని పాఠ్యాంశాల రచయితల సాహిత్య జీవిత విశేషాలను గురించి ఒక ప్రశ్న అడగాలి.

### మూడవ భాగం (4×8=32)

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు - 10(అ)(ఆ),11(అ)(ఆ), 12(అ)(ఆ), 13(అ)(ఆ)

గిరిక బాల్యం, సుభాషితాలు పాఠాలనుంచి ఒక్కొక్కటి చొప్పున, శివాజీ పట్టాభిషేకం, కోయిల, గోసంగి - అనే పాఠ్యభాగాలనుంచి ఒక్కో యూనిట్ నుంచి అంతర్గత ఛాయిస్ తో రెండు ప్రశ్నలు చొప్పున అడగాలి.

.........

శ్రీ రాజారంగయ్య అప్పారావు&చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి)కళాశాల,

విజయవాడ.

బిఏ( హెచ్ఇటి) - 2 సెమిస్టరు

## స్పెషల్ తెలుగు-మాదిరి ప్రశ్నపత్రం

వ్యవధి: 3గంటలు | మొత్తం మార్కులు:60

---

### మొదటి భాగం

1. కింది వాటిలో ఒక పద్యానికి సమగ్రవ్యాఖ్య రాయండి. 1×8=8

(అ) " అను(గుం గ్రీడల నెల్లవారలకు ని ట్లల్లారు ముద్దైన కూ(

తునకున్ వాహిని వాణి( దాల్చు సుకవిస్తోమంబు రప్పించి త

ద్ఘన విద్యామహిమల్ కరామలకముల్ గావించె నాత్మీయనూ

తన పద్మోపచయం బశేషమును ద త్ప్రాప్తంబు గావించుచున్."

(ఆ) " ఆరంభింపరు నీచమానవులు విఘ్నాయాస సంత్రస్తులై

యారంభించి పరిత్యజింతు రురువిఘ్నాయత్తులై మధ్యముల్

ధీరుల్ విఘ్ననిహన్యమాను లగుచున్ ధృత్యున్నతోత్సాహులై

ప్రారబ్ధార్థము లుజ్ఝగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్."

### రెండవభాగం

కింది వాటిలో అయిదు ప్రశ్నలకు సంగ్రహంగా సమాధానాలు రాయండి.

4,5 ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరి. 5×4=20

2. గిరిక ఆటపాటలు నేర్చిన విధాన్ని వివరించండి.
3. కార్యసాధకుల లక్షణం ఏమిటి?
4. కింది వాక్యాలకు సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.
   (అ) గిరికా శుభనామ మిడిర కిల్బిష ఫణితిన్.
   (ఆ) హల్లక కలాపము లుంచు నదీలలామయున్.
5. కింది వాక్యాలకు సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.
   (అ) పెద్దల ధర్మము పెద్ద సేయుమీ.
   (ఆ) సుచరితంబుల నిల్పుము రామరాజ్యమున్.
6. రాజులు అంతా భగవంతుని సేవకులే అన్న రామదాస స్వామి మాటలను వివరించండి.
7. కోయిల పాటలోని ఇతివృత్తం ఏమై ఉంటుందని రాయప్రోలు ఊహించాడు?
8. గోసంగి గురించి సంగ్రహంగా వివరించండి.
9. ఏనుగు లక్ష్మణ కవి సాహిత్య జీవితాన్ని వివరించండి.

## మూడవభాగం

కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. $4\times8=32$

10(అ) గిరిక బాల్యాన్ని కవి వర్ణించిన తీరును వివరించండి.

(లేదా)

(ఆ) సుభాషితాలు పాఠ్యభాగంలోని పరోపకార పద్ధతిని విపులీకరించండి.

11(అ) శివాజీ పట్టాభిషేక పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

(లేదా)

(ఆ) శివాజీ పట్టాభిషేకం ఆధారంగా గడియారం వారి కవితావైదుష్యాన్ని వర్ణించండి.

12(అ) కోయిలను రాయప్రోలు వర్ణించిన విధాన్ని వివరించండి.

(లేదా)

(ఆ) రాయప్రోలు వారి కోయిల పాఠ్యభాగ సారాంశాన్ని తెలపండి.

13(అ) గోసంగి పాఠ్యభాగంలో కవి భావాలను వివరించండి.

(లేదా)

(ఆ) గోసంగి కవిత ఆధారంగా ఎండ్లూరి సుధాకర్ కవితా వైశిష్ట్యాన్ని తెలపండి.

×××